ప్రేమ విషయాన్ని మాట్లాడేందుకు వెళ్తూ..

కందుకూరు, మార్చి 22: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా, గుంతకోడూరు గ్రామానికి చెందిన తూంకుంట శంకర్ (27) కొంత కాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఇక్కడ ఓ యువతిని ప్రేమించాడు. వీరి ప్రేమ వ్యవహారాన్ని తల్లిదండ్రులతో చెప్పాడు. ఆ యువతితో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుందామంటూ.. తల్లిదండ్రులు చెప్పారు. దీంతో అతడు గురువారం వరుసకు సోదరైన మహిళను, ప్రేమించిన యువతిని సంతోష్‌నగర్‌లో బస్సు ఎక్కించి.. అతడి గ్రామానికి పంపించాడు. అతడు కూడా ద్విచక్ర వాహనంపై గ్రామానికి బయలుదేరాడు. అయితే, శంకర్ దెబ్బడగూడ గేటు సమీపంలో వెళ్తుండగా ఎదురుగా వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి వెళ్లి.. గాయపడిన శంకర్‌ను చికిత్స నమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మరణించాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

ఏసీబీ కస్టడీకి పశుసంవర్ధక శాఖ అధికారులు

నాంపల్లి కోర్టులు, మార్చి 22 (నమస్తే తెలంగాణ): గొర్రెల పంపిణీ పథకం కేసులో అరెస్టయిన పశుసంవర్ధక శాఖ అధికారి అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.కృష్ణయ్యను ఐదు రోజుల పోలీసుల కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి మహ్మద్ అఫ్రోజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంచల్‌గూడ జైలులో ఉన్న వీరిని శనివారం ఏసీబీ అధికారులు కస్టడీకి తీసుకోనున్నారు. వీరిద్దరి నుంచి సేకరించిన సమాచారంతో ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొంత మందిని కూడా అరెస్టు చేసే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.



హవాలా నగదు పట్టివేత

చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ వద్ద తనిఖీలు

చాదర్‌ఘాట్‌లో.. రూ.49 లక్షలు పట్టివేత

చాదర్‌ఘాట్, మార్చి 22: నిబంధనలకు విరుద్ధంగా వాహనంలో తరలిస్తున్న రూ.49లక్షల నగదును ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నగదును తరలిస్తున్న ఇద్దరిని తదుపరి విచారణ నిమిత్తం చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు. చాదర్‌ఘాట్ పోలీసుల కథనం ప్రకారం... చాదర్‌ఘాట్ పోలీసులు, ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చాదర్‌ఘాట్ కాజ్‌వే బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టారు. కాచిగూడ వైపు వెళ్తున్న ఓ కారును తనిఖీ చేయగా.. రూ.49లక్షల నగదు పట్టుబడింది. ఎలాంటి పత్రాలు లేకుండా రవి ప్రకాశ్ శర్మ, బొజ్జ సంజీవరావు నగదు తీసుకెళ్తున్నారని పోలీసులు తెలిపారు. సీజ్ చేసిన నగదును ఐటీ శాఖ అధికారులకు అప్పగించనున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో..

మలక్‌పేట, మార్చి 22: మలక్‌పేట పోలీసులు దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్ వద్ద శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.3.20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నగదు తరలిస్తున్న సాయిప్రసాద్‌ను విచారించగా సరైన సమాధానం చెప్పలేదు. దీంతో నగదు సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీఐ ఆంజనేయులు, ఎస్ఐలు సీహెచ్. సురేశ్, బి.జయంత్, నవీన్

బేగంబజార్‌లో..

సుల్తాన్‌బజార్,మార్చి 22: బేగంబజార్ పోలీసులు శుక్రవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రూ. 31 లక్షలు పట్టుబడ్డాయి. నగదు తరలిస్తున్న హీరాలాల్ బిష్ణోయ్, ఆమ్రా రామ్ సావరామ్ దేవసీ, హనుమాన్ రామ్‌ను విచారించారు. హవాలా నగదుగా గుర్తించారు. ఈ నగదులను ఐటీ శాఖకు అప్పగిస్తామని బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు.

తనిఖీలు.. భారీగా నగదు పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 22 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న రూ. 38,73,500 నగదు, 43.11 లీటర్ల లిక్కర్, రూ. 1,18,799 విలువైన వివిధ రకాల వస్తువులను సీజ్ చేసినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఇప్పటి వరకు రూ. 38 లక్షలు సీజ్ చేయగా, పోలీసులు రూ. 47,91,800 నగదుతో పాటు రూ. 19,06,089 విలువైన ఇతర వస్తువులను సీజ్ చేశారని వెల్లడించారు. ఇప్పటి వరకు 34 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు.

సీజ్ చేసిన నగదును మీడియాకు చూపిస్తున్న మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు

మలక్‌పేటలో రూ.10 లక్షలు

మలక్‌పేట: మలక్‌పేట పోలీసులు మూసారాంబాగ్ ఎస్బీఐ కాలనీ పార్కువద్ద నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా కారు డిక్కీలో తీసుకెళ్తున్న రూ.10 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇంజపూర్ నివాసి బొక్క సాయిచరణ్ కారులో నగదు తీసుకెళ్తూ మలక్‌పేట పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ నగదును ఐటీ అధికారులకు అప్పగిస్తామన్నారు.

రూ.17.40 లక్షల హవాలా డబ్బు సీజ్.. ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, మార్చి 22 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా హవాలా పద్ధతిలో డబ్బులు తరలిస్తున్న ఇద్దరిని రాజేంద్ర నగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గురువారం రాత్రి ఆదిత్య గెహ్లోట్, రోహిత్ కలిసి అనుమానాస్పద స్థితిలో ద్విచక్ర వాహనంపై మైలార్‌దేవ్‌పల్లి లబ్బాయ్ కాంటా మీదుగా వెళ్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్ఓటీ బృందం నిందితులను ఆపి, తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వారి వద్ద రూ.17,40,100 నగదు లభించింది. నగదును హవాలా ద్వారా తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో నిందితులు వెల్లడించారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

TOURS & TRAVELS

★29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో॥; ★03/05 - గోరఖ్‌పూర్, కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

FOR SALE

★వాడిన ప్లాస్టిక్ (Plastic), వాడిన కలప (Wood), పాత ఇనుము మా వద్ద కలదు, అమ్మబడును. కొనదలచిన వారు సంప్రదించగలరు. Contact: 9676064086. NT-1767

PLOT FOR SALE

★యాప్రాల్ బాలాజీ నగర్‌లో తూర్పు ఫేసింగ్, 150 చ॥గ॥ల స్థలం మరియు అందలి నిర్మించిన 2 Asbestors రూములతోసహా అమ్మకం. డైరెక్ట్: 9949954009. NT-311812

★Shamirpet, Medchal Dist., 194 Sq.Yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA fully Developed Layout. Ph: 9703544199. NT-327976

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146. NT-2321

★మామిడి, జామ తోటల వెంచర్ అతి తక్కువ ధరలో... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 1 లక్షకే 1 గుంట భూమి. NIMZ ప్రాజెక్టు అతి దగ్గరలో... Cont: 8500664291-ఉషశ్రీ. NT-328105

★బీబీనగర్ to అనంతారం, కేసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

VILLAS SALE @ SHANKARPALLI

₹6200/- Per Sft

2830 Builtup Area

RERA Approved

Bank Loan Available

For More Details

9000423458

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాములు, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజీ ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★Kuntloor, GVR Colony, Beside Central Nursery, N/F, 2BHK Inde House Sale, All Amenities, 30 Feet Road, 100% Vastu, 70 Lakhs Negot: 8688813460. NT-311809

WANTED

jobs Apply Now!

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టి॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, SUDHIR REDDY SURAVARAM, S/o. S.Krishna Vardhan, hereby Change My Name to SUDHIR SURAVARAM, due to wrong entries in My Son UDAY SURAVARAM'S Tenth Marks Memo, vide affidavit Dated 5th March, 2024. NT-10081

★PANDALA SURESH, S/o. Pandala Narsimha Goud, R/o. 2-50, Bandlaguda Jagir, Rajendranagar, Rangareddy-30. Changed Name as PANDALA SURESH GOUD. NT-311872

★PANDALA NARSIMHA, S/o. Pandala Balaiah Goud, R/o. 2-50, Bandlaguda Jagir, Rajendranagar, Rangareddy-30. Changed Name as PANDALA NARSIMHA GOUD. NT-311872

★I, KOTI NISHIT SAI, S/o. Koti Srinivas Rao, R/o. B-609, Rajapushpa Regalia, Kokapet, Gandipet Main Road, Hyderabad-500 075, Telangana State, have Changed My Name as KOTI NISHITH SAI. NT-311813

★I, BATTHULA VENKATESHWARLU, S/o. Late Batthula Kanakaiah, R/o. Plot No. 41, 42, F.No. 101, SV Residency, Jupally Homes, Yapral, Secbad, Medchal-Malkajgiri, Telangana-87, have Changed the Name of My Minor Son BATTHULA JASWANT alias B.JASWANT (DOB: 09-08-2010) as JASH ABHISHEK RAJ BATTHULA. NT-327977

★I, PATLOLLA JAYA BHARATH REDDY, S/o. Laxmi Narasimha Reddy, Aged 46 yrs., R/o. Ft.No. 404, Mohan Ngr., Kothapet, R.R. Dist., TS, Hyd-09. Change My Son's Name from PATLOLLA VENKATA JAI DEVANSH REDDY to PATLOLLA VENKATA JAIVEER REDDY for all purposes. NT-327978

★I, SATTAIAH VELPULA, S/o. Verpula Veeramallu, H.No. 3-93, Mala Bazar, Pasnoor, Suryapet District-508 279. Changed My Name as SATTAIAH VERPULA. NT-327980

LOST

★I, GADE VIJAYA, Lost My Link Doc. 6126/2000, Dated 23/11/2000 CSNO 11372. Complaint lodged in Rachakonda Commissionerate & Informed SRO, I am absolute Owner of the Flat. If found, please Contact: 9490507159. NT-660

★I, KAMLA CHAWDA, W/o. Nautam Chawda, R/o. H.No. 6-3-1247/406, Metro Residency, Somajiguda, Kairtabad, Hyd., T.S. That I have Lost Green Card No. 207-274-817, Lost on Dated 20-03-2024 at RGIA Airport Area. If any found, please Call: 9849808151. NT-328439

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మా "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #6-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చక్రపురి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మైహోపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కళాశాల విద్యార్థులే లక్ష్యంగా..

మత్తు ఆయిల్ విక్రయం

రూ.3.36లక్షల విలువజేసే..

672ఎం.ఎల్ హాషీష్ ఆయిల్ పట్టివేత

ఆటోడ్రైవర్‌ను అరెస్టు చేసిన ఎస్ఓటీ పోలీసులు

సిటీబ్యూరో, మార్చి 22 (నమస్తే తెలంగాణ): కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సూరారం ప్రాంతానికి చెందిన జీవన్ ఆటోడ్రైవర్. వ్యసనాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి, హాషీష్ ఆయిల్ వంటి మత్తు పదార్థాలు విక్రయించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో నాలుగు రోజుల కిందట అరకు నుంచి పెద్ద మొత్తంలో హాషీష్ ఆయిల్ (గంజాయి నుంచి తీసిన నూనె)ను నగరానికి తీసుకువచ్చాడు. ఈ మత్తు ఆయిల్‌ను చిన్న చిన్న ప్లాస్టిక్ డబ్బాల్లో ప్యాక్ చేసి, కళాశాలల వద్ద విద్యార్థులకు, లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఎస్ఓటీ బృందం.. శుక్రవారం జీవన్ ఆటోను తనిఖీ చేయగా.. రూ. 3.36 లక్షల విలువజేసే 672ఎం.ఎల్‌ల హాషీష్ ఆయిల్ బయటపడింది. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి, ఆటోతో సహా హాషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును సూరారం పోలీసులకు అప్పగించారు.

మద్యం మత్తులో డ్రైవింగ్.. జైలు శిక్ష

కాచిగూడ,మార్చి 22: మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు కోర్టు జైలు శిక్ష విధించింది. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల కాచిగూడ, బర్కత్‌పుర తదితర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందిపై కేసులు నమోదు చేశారు. బుధవారం, శుక్రవారం నాంపల్లి 7 ఎంఎం కోర్టులో వీరందరినీ హాజరుపర్చగా.. ముగ్గురికి 2 రోజులు, 12 మందికి 4 రోజులు, ఒకరికి 22 రోజుల జైలు శిక్షను శుక్రవారం న్యాయస్థానం విధించింది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తాగుడుకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు.

స్థల విక్రయం పేరుతో..

బంజారాహిల్స్,మార్చి 22: బెంగళూరు నగరంలో అత్యంత ముఖ్యమైన ప్రాంతంలో ఉన్న స్థలాన్ని అత్యవసరంగా విక్రయించాల్సి వచ్చిందంటూ నమ్మించి ఓ బిల్డర్ వద్ద నుంచి రూ.5.35 కోట్లను తీసుకుని మోసం చేసిన వ్యవహారంలో నలుగురిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌కు చెందిన కాటంరెడ్డి శశిధర్ రెడ్డి బిల్డర్. శ్రీవెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ పేరుతో సంస్థను నడిపిస్తున్నాడు. అతడికి రెండేళ్ల కిందట బెంగళూరుకు చెందిన బీసీ.మైలారప్ప ద్వారా బెంగళూరుకు చెందిన కె.కృష్ణ ప్రసాద్, జాకాన్స్ బిల్డింగ్ టెక్నాలజీస్ సంస్థ భాగస్వామి ఆర్.జగన్నాథ్, హరన్వారాకు చెందిన గున్నా సురేందర్‌రెడ్డి పరిచయమయ్యారు. బెంగళూరులోని ఎలహంక ప్రాంతంలోని హోసనహళ్లి గ్రామంలో కృష్ణప్రసాద్‌కు 11.30 ఎకరాల స్థలం ఉన్నదని మైలారప్ప చెప్పాడు. ఈ స్థలాన్ని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కృష్ణప్రసాద్ తండ్రి గోపీనాథ్‌కు కేటాయించిందని నమ్మబలికారు. ప్రభుత్వం కేటాయించినట్లు అనేక రకాల పత్రాలను చూపించారు. ఈ స్థలాన్ని డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలనుకుంటున్నాం.. అత్యవసరంగా డబ్బులు అవసరం పడటంతో విక్రయించాలని నిర్ణయించినట్లు నమ్మబలికారు. వారి మాటలు నమ్మిన శశిధర్‌రెడ్డి రూ.14 కోట్లకు స్థలాన్ని కొనేందుకు అంగీకరించారు. ఇందుకు రూ.5.35 కోట్లు కృష్ణ ప్రసాద్‌తో పాటు కొంత మొత్తాన్ని ఆర్. జగన్నాథ్‌కు చెందిన జాకాన్ బిల్డింగ్ సొసైటీకి చెల్లించాడు. కొన్నాళ్ల తర్వాత వాకబు చేయగా.. ఆ స్థలంపై కృష్ణప్రసాద్‌కు ఎలాంటి హక్కులు లేవని తేలింది. ఆ స్థలాన్ని 2022 జూన్‌లో కర్ణాటక ప్రభుత్వం వైఏఎస్ చారిటబుల్ ట్రస్ట్, కొడాడ సమాజ.. అనే సంస్థలకు కేటాయించినట్లు గుర్తించారు. బోగస్ పత్రాలు చూపించి స్థలం తమదేనని నమ్మించిన కె.కృష్ణ ప్రసాద్, ఆర్.జగన్నాథ్, గున్నా సురేందర్‌రెడ్డి, బీసీ.మైలారప్పలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు శశిధర్‌రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించగా.. ఐపీసీ 420, 506, రెడ్‌విత్ 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులోని నలుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.

మెరుగైన వైద్యం అందించాలి

మెహిదీపట్నం: ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గోల్కొండలో ఉన్న ఏరియా ఆస్పత్రిని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, పేషి కమిషనర్ యూనస్ పర్వేజ్ కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, డాక్టర్ల పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంవో డాక్టర్ వినాయక రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై ..

వెంగళరావునగర్, మార్చి 22: ప్రేమ విఫలమై మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రావణ్ కథనం ప్రకారం.. బీకేగూడలో కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్న బంటు అఖిలేష్ (26) ఓ టీవీ చానల్‌లో వీడియో గ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం అతడి తల్లి వంట పని చేసేందుకు బయటకు వెళ్లింది. రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఓ యువతి ఆమెను ఫోన్‌చేసింది. తొందరగా ఇంటికి వెళ్లండి.. అఖిలేష్